విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 22 మార్చి 2024 8పేజీలు

వైసీపీ కార్యకర్తలుగా మారిన వాలంటీర్లు..!

ఉద్యోగాలకు రాజీనామా....వైసీపీ అభ్యర్థుల కోసం ప్రచారం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పిగానిపల్లి పంచాయతీలోని వాలంటీర్లు అందరూ జగన్ మోహన్‌రెడ్డిని మరల సీఎంగా, కె.ఆర్.జె భరత్‌ను ఎమ్మెల్యే గా గెలిపించటానికి మేము సిద్ధం అంటూ వాలంటీర్లు అందరూ సామూహికంగా ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నామనితెలిపారు. జగన్మోహన్ రెడ్డి చదువుకుని పేదరికంతో ఉంటున్నటువంటి మాలాంటి నిరుద్యోగ యువతకి వాలంటీర్ ఉద్యోగాన్ని ఇచ్చి గౌరవించి మా కుటుంబాల్లో వెలుగులు నింపినందుకు అభినందనలు తెలుపు తున్నామని, గుడిపల్లి

2

వెదురుకుప్పం పోలీసుల దాష్టీకం..?

భూ వివాదంలో అదుపులోకి రైతన్న - పోలీస్ స్టేషన్లో వేధింపులు
అవమానభారంతో రైతు ఆత్మహత్య - పోలీస్ స్టేషన్ ముందు శవంతో బాధితుల నిరసన
-ఎస్సై పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

విశాలాంధ్ర - వెదురుకుప్పం: పోలీసుల అత్యుత్సాహం,దాష్టీకంతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. మృతుని కుటుంబీకులు అందించిన సమాచారం మేరకు వెదురుకుప్పం మండలం మర్రిమాకుల కండిగకు చెందిన చంద్రశేఖర్, దేశయ్య అనే ఇద్దరు అన్నదమ్ముల మధ్య కొంతకాలంగా భూ వివాదం చోటుచేసుకుని కోర్టులో కేసు నడుస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో దేసయ్య భార్య సంపూర్ణ గురువారం ఉదయం తమ భూముల వివాదం విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ఇద్దరు కానిస్టేబులను పంపి చంద్రశేఖర్‌ని తీసుకురావాల్సిందిగా ఆదేశించాడు. మర్రిమాకుల కండిగలో పొలాల వద్ద ఉన్న చంద్రశేఖర్‌ను పోలీస్ స్టేషన్‌కి రావలసిందిగా కానిస్టేబులు పిలవడం జరిగింది. దీంతో భూముల విషయము కోర్టులో ఉన్న క్రమంలో నేను పోలీస్ స్టేషన్‌కి ఎందుకు రావాలని చంద్రశేఖర్ ప్రశ్నించాడు. అయితే పోలీసులు బలవంతంగా లాక్కొని తమ బైక్ లో తీసు కొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ క్రమంలో సుమారు నాలుగు గంటలపాటు

2

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వం

...... కూటమి అసమ్మతి నేతల నిర్ణయం ......

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వమని... మిగిలిన వారిలో అధిష్టానం ఎవరిని నిర్ణయించినా విజయానికి కృషి చేస్తామని కూటమి అసమ్మతి నేతలు స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీనాయుడు, సత్రవాడ మునిరామయ్య, జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా, బీజేపీ జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి తమ అనుచరులతో పట్టణంలోని నగరివీధిలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో రహస్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీవీనాయుడు మాట్లాడుతూ... బొజ్జల కుటుంబం వంశ పార్యంపరంగా శ్రీకాళహస్తిలో రాజకీయం చేస్తోందన్నారు. ప్రస్తుతం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తనకు వయసు రీత్యా ఒక అవకాశం కల్పిస్తే గెలిచి చూపిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేసిన సేవా కార్యక్రమాలు తన విజయానికి దోహద పడతాయని ఎస్సీవీ అభిప్రాయపడ్డారు. ఇక జనసేన నియోజకవకర్గం ఇన్ ఛార్జి వినుత కోటా మాట్లాడుతూ... కూటమి అభ్యర్థిగా తన పేరు జనసేన అధిష్టానం

2

ప్రిసైడింగ్ అధికారుల పాత్ర

ఎన్నికల నిర్వహణలో కీలకం

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ

విశాలాంధ్ర - తిరుపతి : ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించబడిన ఎన్నికల విధులను ఎంతో పకడ్బందీగా, పూర్తి అవగాహనతో పీ.ఓ హ్యాండ్ బుక్ మేరకు, ఎన్నికల

2లో

సిపాయి గారూ...! ఇదేంది సారూ..?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ నేతలు ఎన్నికల నియమావళిని పట్టించుకోవడం లేదు. సాదా సీదా కార్యకర్తలు ఈ నియమావళి ఉల్లంఘిస్తే తెలియక చేశారను కోవచ్చు. ఉన్నత చదువులు చదివి... ప్రస్తుతం అధికార పార్టీ తరపున స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులుగా డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంలాంటి వ్యక్తే ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే ఎవరు చర్యలు తీసుకోవాలి..? అధికారులకు ఈ విషయం తెలిసినా పట్టించుకోక పోవడం విచారకరం. ఎన్నికల వేళ ఓటర్లను ప్రలోభ పెట్టాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం కొంతకాలంగా 'సిపాయి భరోసా' పేరుతో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే.

ముగ్గురు "రామచంద్రుల్లో" విజయం ఎవరిది!

- నియోజకవర్గంలో త్రిముఖ పోటీ

విశాలాంధ్ర - పుంగనూరు : పుంగనూరు నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఆసన్నం కావడం జరిగింది అందులో భాగంగా వైయస్సార్ పార్టీ నుండి ఇదివరకే 3 పర్యాయాలు పుంగనూరు శాసనసభ్యులుగా గెలుపొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ నుండి చల్లా రామచంద్రారెడ్డి బీసీవై పార్టీ నుండి బోడె రామచంద్ర యాదవ్ పోటీలో పాల్గొనే అవకాశం ఉన్నది ఎన్నికల్లో అంత ఆషామాసిగా ఈజీగా గెలుపొందే అవకాశం ఎవరికీ లేదనే అంశం ప్రజల్లో చర్చనీయసంగా మారడం జరిగింది వైయస్సార్ పార్టీ నుండి పుంగనూరు శాసనసభ్యులుగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 2019 ఎన్నికల్లోనే చివరి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఈసారి అవకాశం ఇవ్వాలని పదేపదే ప్రజలను వేడుకోవడం జరిగింది కానీ మరలా 2024 ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధం కావడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గెలిపించాలని నియోజక వర్గ పరిధిలో విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతున్నది నియోజవర్గం మొత్తంలో అన్ని గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు యువత బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలను ఆకర్షించి విజయవంతం చేయడం జరిగింది అంతేగాక పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్రంలోనే వైయస్సార్ పార్టీలో కీలక మంత్రిగా పనిచేస్తూ నియోజకవర్గం పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అభివృద్ధి కార్యక్రమాలే నన్ను గెలిపిస్తాయని నినాదంతో ఆయన ముందుకు వెళ్లడం జరిగినది అయితే ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపణలు ఆయనపై నియోజకవర్గ పరిధిలో ఎక్కడ చూసినా వినిపించడం జరుగుతున్నది అయినా నేను చేసిన అభివృద్ధి నన్ను గెలిపిస్తాయని మరియు పార్టీ నాయకులు కార్యకర్తల దృఢత్వం వలన భారీ మెజార్టీతో గెలుపొందడం జరుగుతుందన్న విశ్వాసంతో ముందుకు సాగడం జరుగుతున్నది పార్టీ నాయకులు కార్యకర్తలు నమ్ముకుని నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారం చేయకుండా ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పుజెప్పిన 65 నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తుండడం జరుగుతున్నది తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డి వారి తాత వారి నాన్న ఇద్దరూ మాజీ శాసనసభ్యులు అయినప్పటికీ వారంతా పీలేరు నియోజకవర్గంలో రాజకీయం చేస్తూ గెలుపొందడం జరిగింది వారి వారసులుగా వచ్చిన చల్లా రామచంద్రారెడ్డి కి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గత రెండు సంవత్సరాలు ముందట నియోజవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడం జరిగింది ఆయన కూడా పార్టీ విధేయుడుగా ఉంటూ పార్టీ నాయకులు కార్యకర్తలు ను గత రెండు సంవత్సరాలుగా అధికార పార్టీ వేధింపుల నుండి కాపాడుకుంటూ పార్టీ బలోపేతం కోసం పనిచేయడ ంతో ఆయనకే నారా చంద్రబాబు నాయుడు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగాటికెట్ ప్రకటించడం జరిగింది ఆయన నియోజకవర్గంలో టిడిపికి ఎవరు పోటీ చేసిన 70 వేలు పైచిలుకు ఓట్లు పడతాయని ఆశించడం జరిగినది కొద్దిగా నియోజవర్గంలో కష్టపడి ప్రజామన్ననాలు పొందుతే గెలుపు సాధ్యమనే నిర్ణయంతో ముందుకు వెళ్లడం జరుగుతున్నది 2019 ఎన్నికల్లో ప్రస్తుత మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 30 వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందడం జరిగింది టిడిపి గెలవాలంటే 30000 సాధిస్తే గెలుపొందడం ఈజీ అని వారు ఊహ గణాలతో ముందుకు సాగడం జరుగుతున్నది బిజెపి జనసేన ఓట్లు కలిసి వస్తాయని ఆశాజనకంత ముందుకు సాగడం జరిగినది గత ఎన్నికల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో నూతన కాలువ కుటుంబం నుండి ఎన్ అనుష రెడ్డి పోటీ చేసి ఓడడం జరిగింది.

2లో

వైసీపీ కార్యకర్తలుగా మారిన వాలంటీర్లు

(మొదటి పేజీ తరువాయి) మండలం కుప్పిగానిపల్లి పంచాయతీలోని వాలంటీర్లు అందరు సీఎంగా జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే గా భరత్ ఇద్దరి గెలుపు కోసం ఎన్నికల్లో సైన్యంలాగా పనిచేయాలని నిర్ణయించుకున్నామని, వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పనిచేయకూడదని ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు స్వచ్ఛందంగా వాలంటీర్ ఉద్యోగానికి గుడిపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయంలో మేము అందరం రాజీనామా పత్రాన్ని కుప్పిగాని పల్లి సర్పంచ్ రామ మూర్తి ఆధ్వర్యంలో ఎంపీడీఓకు అందజేశాము అని వాలంటీర్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి వలన మాకు ఉద్యోగం వచ్చింది ఆయనకోసం మేము 14 మంది ప్రస్తుతం రాజీనామా చేస్తున్నామని, మరల ఆంధ్రప్రదేశ్ సీఎంగా గెలిపించటానికి, కుప్పం ఎమ్మెల్యేగా కె.ఆర్.జె.భరత్‌ను గెలిపించటానికి మేము అందరం కలిసి సైన్యంలా పనిచేస్తామన్నారు.

ముగ్గురు రామచంద్రుల్లో విజయం ఎవరిది!

(మొదటి పేజీ తరువాయి) ఆమెకు నియోజవర్గంలో ఏ మండలంలో కూడా పట్టు లేకపోవడంతో ఓడిపోయిందనే విమర్శలు లేకపోలేదు కానీ ఇప్పుడు నియోజవర్గ ఇన్చార్జిగా ఉన్న చల్లా రామచంద్రారెడ్డికి పులిచెర్ల రొంపిచర్ల మండలాల్లో బలమైన టిడిపి బలం ఉందని వచ్చే 2024 ఎన్నికల్లో గెలవడం ఖాయమని నినాదంతో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎక్కడ చూసినా గుసగుసలాడుకోవడం జరుగుతున్నది. మూడో వ్యక్తిగా పోటీ చేస్తున్న బోడె రామచంద్ర యాదవ్ తనే స్వయంగా రాష్ట్రంలో బీసీవై పార్టీని నెలకొల్పి రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పటిష్టం కోసం బలోపేతం కోసం సభలు సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు చేరువే విధంగా ప్రకటిస్తూ ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందాలంటే నీతివంతమైన పాలన అందాలంటే బీసీ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని ఎక్కడ చూసినా ప్రచారం చేస్తూ ముందుకు సాగడం జరిగింది అంతేగాక 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ నుండి బోడె రామచంద్ర యాదవ్ పోటీ చేసి ఓడినప్పటికీ జనసేన పార్టీని పక్కనపెట్టి ప్రజల అజెండాతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు ప్రజల్లో సమావేశాలు సభలు నిర్వహించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది వాటిని అధికార పార్టీకి చెందిన నాయకులు అడ్డుకుని తీవ్ర ఇబ్బంది పెట్టారని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రజా మన్నలు పొందడం జరిగింది అధికార పార్టీ చేసిన దౌర్జన్యాలు దుర్మార్గాలు మాపై పెట్టిన అక్రమ కేసులు నాకు కలిసి వస్తాయనే భావనతో ముందుకు సాగడం జరిగింది అంతేగాక సినీ గ్లామర్ పుంగనూరు ప్రాంత ప్రజలకు పరిచయం చేసే విధంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడానికి ప్రముఖ హీరోయిన్ తమన్నా యాంకర్ సుమ సింగర్ సునీత లాంటి సీనియర్ యాక్టర్స్ ను పిలిపించి ప్రజల్లో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకోవడం జరిగింది ఇలా మూడు పార్టీలకు చెందిన నేతలు వారి వారి బ్రహ్మాస్త్రాలతో ప్రజలను ఆకర్షించే విధంగా ముందుకు సాగడం జరిగినది కానీ 2024 ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందో ప్రజలంతా వేచి చూడాల్సి ఉంది ఎవరు వచ్చినా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే చాలని ప్రజలంతా ఆశాజనకంతో వేచి చూడడం జరుగుతున్నది.

వెదురుకుప్పం పోలీసులు దాష్టీకం ...?

(మొదటి పేజీ తరువాయి) పోలీస్‌స్టేషన్లో చంద్రశేఖర్ని కూర్చోబెట్టారు. కాగా మధ్యాహ్నం రెండు గంటలకు తాను ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నానని అతని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలిపినట్లు వాళ్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు హుటా హుటిన పోలీస్ స్టేషన్కు చేరుకొని చంద్రశేఖర్ ఎక్కడని ప్రశ్నించగా ఇప్పుడే బయట వెళ్ళాడని పోలీసులు చెప్పారన్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో పలుచోట్ల వెతుకులాట ప్రారంభించారు. చంద్రశేఖర్ నిర్జీవంగా పడి ఉన్నట్లు గుర్తించారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. దీంతో తిరుపతికి తీసుకుపోవాల్సిందిగా వైద్యులు సూచించడంతో తిరుపతికి తీసుకెళుతుండగా మార్గం మధ్యమంలో మృతి చెందాడని చెప్పారు. దీంతో ఆగ్రహించిన మృతుని కుటుంబీకులు పోలీస్ స్టేషన్ ముందు ఉంచి నిరసన తెలిపారు. సుమారు ఐదు గంటల నుంచి ఎనిమిది గంటలవుతున్నా అక్కడే గడిపారు. పోలీసులకు మృతుని కుటుంబీకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది .అనంతరం కార్వేటి నగరం సిఐ సత్తిబాబు పోలీస్ స్టేషన్కు వచ్చి బాధిత కుటుంబీకులతో చర్చించారు. అనంతరం డిఎస్పి మూర్తి పోలీస్ స్టేషన్ చేరుకొని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయమై మృతుని కుటుంబీకులు పోలీసుల తీరుపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు .

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వం

(మొదటి పేజీ తరువాయి) పరిశీలిస్తోందన్నారు. అందులో భాగంగానే తనను శుక్రవారం మంగళగిరి ప్రధాన కార్యాలయానికి రమ్మని అధిష్టానం పిలిచిందన్నారు. తాను ఎంతో కాలంగా ప్రచారం నిర్వహిస్తున్నానని... ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా తనను ప్రకటిస్తే తన విజయానికి అందరూ సహకరించాలని వినుత విజ్ఞప్తి చేశారు. ఇక బీజేపీ జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ... కూటమి ఉమ్మడి అభ్యర్థిగా తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పేరు పరిశీలనలో ఉందని... అందుకే ఆయన ఢిల్లీలో మకాం వేశారన్నారు. కోలా ఆనంద్ కు టికెట్ ఇస్తే ఆయన విజయానికి సహాయకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీవీనాయుడు, కోలా ఆనంద్, వినుత ఈ ముగ్గురిలో పొత్తులో భాగంగా ఎవరికి టికెట్ ఇచ్చినా కలసి పని చేయాలని అసమ్మతి నేతలు ఒక నిర్ణయానికి వచ్చారు. కాగా అసమ్మతి నేతల తీరు శ్రీకాళహస్తిలో చర్చనీయాంశంగా మారింది. పొత్తుల్లో భాగంగా అధిష్టానం కూటమి అభ్యర్థిని ప్రకటించిన తరువాత ఇలా ధిక్కరించడం ఏమిటని శ్రీకాళహస్తి వాసులు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థికి లాభం చేకూర్చాలనే చెడు ఉద్దేశ్యంతోనే కూటమి అసమ్మతి నేతలు ఇలా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఏదైనా సమస్య ఉంటే అధిష్టానికి తెలియచేయాలే తప్ప... ఇలా రహస్య భేటీలు, పత్రికా సమావేశాలు నిర్వహించి కూటమి పరువు తీయడం ఏమిటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు ఎక్కడికి దారి తీస్తాయో వేచి చూడాలి.

ఎన్నికల నిర్వహణలో కీలకం

(మొదటి పేజీ తరువాయి) సంఘం మార్గదర్శకాల మేరకు చేపట్టాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ అన్నారు. గురువారం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులకు మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు హ్యాండ్స్ ఆన్ శిక్షణ కార్యక్రమం జిల్లా యంత్రాంగం నిర్వహించగా తిరుపతి శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ కళాశాల ఆడిటోరియం నందు చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని పీ.ఓ, ఎ.పీ.ఓ లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ముందుగా పరిశీలించి దిశా నిర్దేశం చేసిన అనంతరం తిరుపతి నియోజక వర్గానికి సంబంధించిన పీ.ఓ మరియు ఏపీఓలకు శిక్షణ జరుగుతున్న కచ్చపి ఆడిటోరియం నందు పాల్గొని కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికలు 2024 లోక్ సభ మరియు శాసన సభ ఎన్నికల నిర్వహణ లో పి.ఓ ల పాత్ర చాలా కీలకమని, ఎప్పటికప్పుడు ఎన్నికలు కొత్తగా చూడాలని, ఈ సారి ఎన్నికలలో పలు కొత్త అంశాలు సూచనలు ఉన్నాయని, పూర్తిగా పీ.ఓ హ్యాండ్ బుక్ చదివి అవగాహన కలిగి ఉండాలి అని, అప్పుడు మా ఎన్నికల నిర్వహణ సులువు అవుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు మాత్రమే పోలింగ్ కేంద్రంలో పి.ఓ లు విధులు నిర్వహించాలన్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఈ ప్రక్రియను ఉదయం 6.45 గం. లలోపు పూర్తి చేయాలని అన్నారు. మాక్ పోల్ జరపకుండా పోలింగ్ ప్రారంభించకూడదని, ఉదయం 7 గంటల కల్లా పోలింగ్ ప్రారంభించాలన్నారు. పి.ఓ డైరీ, ఇతర పత్రాలు ఎప్పటికప్పుడు పి.ఓ లు నమోదు చేయాలని సూచించారు. 17 (సి) ని రాజకీయ పార్టీల ఏజెంట్ల కు అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత సెక్టార్ అధికారికి, రిటర్నింగ్ అధికారికి తెలియ చేయాలన్నారు. ఈవిఎం మరియు పోలింగ్ కేంద్రాలలో సమస్య లు ఉంటే సెక్టోరియల్ అధికారికి తెలియజేయాలని అన్నారు. విధులు కేటాయించబడిన నియోజకవర్గంలో ఆర్.ఓ ఆధ్వర్యంలో రెండో విడత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పి.ఓ లు, ఏపీఓ లు, ఇతర పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఈవిఎంలను పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లేటప్పటి నుండి తిరిగి ఈవీఎంలను రిసెప్షన్ కేంద్రంలో అప్పగించే వరకు బాధ్యతగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ.సి.ఐ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల విధులు వేయడం జరిగిందన్నారు. మీ అందరి సురక్షితం మా బాధ్యత అని, సమిష్టిగా మనమందరం కలిసి మన జిల్లాలో సాధారణ ఎన్నికలు 2024 లను విజయవంతం చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలపై 16 వీడియోలు ఉన్నాయని రిఫరెన్స్ కోసం వాటిని చూడాలని సూచించారు. ఈ ఆర్ ఓ తిరుపతి అదితి సింగ్ మాట్లాడుతూ హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇవ్వడం వలన ప్రతి ఒక్క ప్రిసైడింగ్ అధికారికి పూర్తి అవగాహన వస్తుందని, ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని, బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ జీఎం స్మార్ట్ సిటీ తిరుపతి చంద్రమౌళి, ఎస్డిసి మురళి పిఓల యొక్క పోలింగ్ నిర్వహణ బాధ్యతల గురించి విశదంగా శిక్షణ ఇచ్చారు. టెండర్ ఓట్, ఛాలెంజింగ్ ఓట్ తదితర అంశాలపై వివరించి, పలు ఫార్మాట్లపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధికారులు ప్రతాప్ రెడ్డి, బాల కొండయ్య తదితర అధికారులు పీ.ఓ లు, ఏపిఓలు పాల్గొన్నారు.

సిపాయి గారూ...! ఇదేందీ సారూ..?

(మొదటి పేజీ తరువాయి) అయినా డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం తన అనుచరగణంతో కలసి గురువారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం 33వ వార్డు పరిధిలో పూసలవీధికి చెందిన కాలేషా కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఇది చూసి స్థానికులు ముక్కున వేలేసుకున్నారు. ఉన్నత చదువులు చదివిన శాసనమండలి సభ్యులే ఇలా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడం ఎంతవరకు న్యాయమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్న డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండు చేస్తున్నారు.

టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని

ప్రజలకు వివరించండి

- బాబు పీఏ. మనోహర్

విశాలాంధ్ర – చిత్తూరు: మండల పరిధిలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి సూచించారు గురువారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి వైసీపీ పాలనలో అభివృద్ధికి నోచుకోలేదని ఇందుకు గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలకు తెలపాలన్నారు అదేవిధంగా టీడీపీ పాలనలో అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు అందించిన విషయాన్ని వివరించి త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో చంద్రబాబు కు భారీ మెజారిటీ తో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనంతరం నారా దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్న పిల్లల చేత కేక్ కట్ చేయించి అన్న క్యాంటీన్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో నరసింహులు, రామ్మూర్తి, చలపతి, గంట్లప్ప గౌడు, నియాజ్ అహ్మద్ (నియ్యా) సలాం సాబ్ , సుబ్రి, సతీష్, ఆదిల్ బాషా అవినాష్ , మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఏప్రిల్ 16న కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరిలో వెలసిన అతి పురాతనమైన శ్రీ కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 16వ తేదీ అంకురార్పణతో ప్రారంభం కానున్నాయని ఆలయ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రగిరిలో వెలసిన శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 17వ తేదీ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు శ్రీ కోదండ రామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. రూ. 750/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఏప్రిల్ 26వ తేదీ ఉదయం 9 నుండి 10.15 గంటల వరకు శ్రీ రామపట్టాభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, సంగీత కచేరీలు నిర్వహించనున్నట్లు టిటిడి అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అప్రమత్తంగా ఉండండి

- తహసీల్దార్

విశాలాంధ్ర – చిత్తూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ శ్రీధర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు పోలింగ్ కేంద్రాలు, మౌలిక వసతులు, ఓటర్ల జాబితా తదితర వాటిపై దిశా నిర్దేశం చేశారు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దిలీప్ కుమార్, మరియు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రాజును పరామర్శించిన నారా కుటుంబం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమలలో గురువారం టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునేందుకు ఎన్టీఆర్ రాజు, టీటీడీ అన్నదానం క్యాంటీన్ సమీపంలో ఎన్టీఆర్ రాజు ఉన్నారని తెలుసుకొనిటిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తల్లి, నారా భువనేశ్వరి , కోడలు నారా బ్రాహ్మ ణి, కుటుంబ సభ్యులతో పాటు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఇంటికి నారా లోకేష్ కుటుంబ సభ్యులు వెళ్లి రాజు ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకుని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేయడంతో పాటు కొద్దిసేపు రాజకీయాల గురించి ముచ్చటించారు.

'స్థానికత'ను ప్రశ్నించడం హాస్యాస్పదం

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: వైసీపీ నేతలు తన భర్త బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్థానికతను ప్రశ్నించడం హాస్యాస్పదమని బొజ్జల రిషితారెడ్డి ఎద్దేవా చేశారు. తొట్టంబేడు మండలానికి చెందిన వైసీపీ ఎంపీటీసీ చెంచులక్ష్మి, ఆమె భర్త శోభన్ నాయుడు ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం తాటిపర్తిలో టీడీపీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సభకు బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబం భారత దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో ఉన్న సంగతి ఈ ప్రాంత వాసులకు అందరికీ తెలిసినా వైసీపీ నేతలకు తెలియక పోవడం విచిత్రంగా ఉందన్నారు. ఇతరుల పిల్లలలాగానే తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చదువుల కోసం హైదరాబాదులో ఉండేవారన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత తన భర్త అన్ని వేళలా శ్రీకాళహస్తి వాసులకు అందుబాటులో ఉంటున్నారన్నారు. బియ్యపు మధుసూదనరెడ్డి శాసనసభ్యులు కాక మునుపు బెంగళూరులో ఉన్న విషయం అందరికీ తెలుసన్నారు. బొజ్జల కుటుంబం తరతరాలుగా ఊరందూరులో ఉన్నప్పటికీ స్థానికులు కాదని అధికార పార్టీ నేతలు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని వేళలా శ్రీకాళహస్తి ప్రజలకు అందుబాటులో ఉంటారని బొజ్జల రిషితారెడ్డి భరోసాఇచ్చారు. ఇక తన మామ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో తొట్టంబేడు మండలంలో అనేక పరిశ్రమలు స్థాపించడానికి కృషి చేశారన్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపిస్తే తొట్టంబేడు మండలానికి మరిన్ని పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని బొజ్జల రిషితారెడ్డి హామీఇచ్చారు. మే 13న జరగనున్న సార్వ త్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు మునిరాజానాయుడు, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు

25 నుంచి బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్ మాఅన్నయ్య

విశాలాంధ్ర - తిరుపతి: అనూహ్యమైన కథతో రానున్న' మా అన్నయ్య' మార్చి 25న ప్రారంభం, సోమవారం నుంచి శనివారంవరకు ప్రతిరోజు సాయంత్రం 6:30గంటలకు, మీజి తెలుగులో ప్రసారంకానున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మా అన్నయ్య సీరియల్ కథగంగాధర్ జీవితం చుట్టూ తిరుగుతుందన్నారు. ప్రముఖ నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనిపించనున్నారని, రాధమ్మ కూతురులో అరవింద్ పాత్రను పోషించడం ద్వారా విజయవంతంగా తన స్టార్ పవర్ ని స్థాపించుకున్నారనన్నారు. ఈ షో గ్రాండ్ లాంచ్ మరియు దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్- అనురాధగూడూరు మాట్లాడుతూ, జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మరొక విలక్షణమైన కథను తీసుకురావడం మాకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే కథాంశం, ప్రతిభావంతులైన నటీనటులతో రూపొందుతున్న ఈ కథ మన హృదయానికి చాలా దగ్గరగా ఉంటుంది, అంతేకాకుండా, తెలుగు బుల్లితెరపై తొలిసారిగా ఒక కథానాయకుడి కోణం నుంచి చూడబోతున్నమా అన్నయ్య ప్రేక్షకులను తప్పక అలరిస్తుందనన్నారు. ప్రధానపాత్ర పోషిస్తున్న గోకుల్ మీనన్ మాట్లాడుతూ.. 'జీ తెలుగులో నేను నటిస్తున్న రెండోసీరియల్ ఇది మా అన్నయ్య కథ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థమైత్రీ మూవీమేకర్స్ రూపొందిస్తున్న ఈ సీరియల్ లో నటించడం చాలా ఆనందంగా ఉందనీ, భావోద్వేగాలతోకూడిన ఇలాంటి లోతైన పాత్రను పోషించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను' అన్నారు.మా అన్నయ్య ఈ సీరియల్ ప్రారంభం సందర్భంగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ వెండితెరపైనే కాకుండా బుల్లితెర ప్రేక్షకులకూ వినోదం పంచడంలో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే సీరియల్స్ కార్యక్రమాలతో విజయవంతంగా కొనసాగుతున్న జి తెలుగు మా పరిధిని విస్తరించేందుకు ఒక అద్భుతమైన వేదికను అందిస్తోందనన్నారు.

పిఎఫ్/ఎపిజిల్ఐ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి: ఎస్టీయు

విశాలాంధ్ర - తిరుపతి: గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని జడ్పీ సీఈవో శ్రీమతి పి గ్లోరి యాకి , తిరుపతి జిల్లా శాఖ నాయకులు జగన్నాథం, కటారి మోహన్, దేవేంద్ర, వాసుతదితరులు బుధవారం జడ్పీ కార్యాలయంలో(చిత్తూరు) కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆమేరకు పిఎఫ్ కు సంబంధించి రుణ మంజూరుకు దరఖాస్తు చేసుకోవడం, మిస్సింగ్ క్రెడిట్స్, ప్రీమియం జమ, పదవీ విరమణ అనంతరం పిఎఫ్ తుదిచెల్లింపులు వంటి అంశాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను సీఈవో దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుపతి జిల్లాకు సంబంధించి ఉమ్మడి జిల్లాలోని 20 మండలాల ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల పిఎఫ్ సమస్యలను వివరించారు. నెలవారీ పి.ఎఫ్ జమల లోపాలను సరిదిద్దడానికి సబ్ ట్రెజరీ కార్యాలయం పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. పిఎఫ్ కు సంబంధించి ప్రత్యేక యాప్ ను విడుదల చేయాలని కోరారు. పిఎఫ్ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని సీఈఓ హామీ ఇచ్చారని వారు తెలిపారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జీవిత భీమా కార్యాలయంలో ఉప సంచాలకులను శ్రీ వెంకటేశ్వర్లు గారిని కలిసి మిస్సింగ్ క్రెడిట్స్ సక్రమంగా వ్యక్తిగత ఖాతాలకు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మరియు నూతనంగా కాబోతున్న ఆన్లైన్ నిధి గూర్చి సంబంధితలకు ఆయా అధికార్లద్వారా శిక్షణ గైకొనేలా చర్యలు తీసుకొని అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తగు చర్యలుతీసు కుంటామని ఉపసంచాలకులు హామీఇచ్చారని తెలిపారు.

గూడూరులో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో వేసవి తాపాన్ని తీర్చేందుకు గురువారం రాజినేని రామానాయుడు ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజినేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు పిచ్చయ్య నాయుడు, రామయ్య నాయుడు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడంతో పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం పాదచారులు, ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు.

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి విజయం తథ్యం

విశాలాంధ్ర - గూడూరు : బీజేపీ, టీడీపీ, జేఎస్పీల కలయిక సూపర్ హిట్ కాంబినేషన్ అని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అన్నారు. గురువారం గూడూరు మధురెడ్డి కాలనీలో బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బీజేపీ, జనసేన నాయకులను కలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు అరికట్ల బాలకృష్ణమ నాయుడు, మనోజ్ కుమార్, భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, వేముల సునీల్, దువ్వూరు రవీంద్ర రెడ్డి, రాజేష్, వెంకటేష్, శివ ప్రసాద్ గౌడ్, తీగల చంద్రశేఖర్, పేటేటి చంద్రనీల్, పాల్గొన్నారు.

నీలగిరి చెట్లు నరికేస్తున్న అటవీశాఖ - అడ్డుకున్న గిరిజనులు

విశాలాంధ్ర-తొట్టంబేడు: సుమారు రెండు దశాబ్దాల కిందట వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో పెంచిన నీలగిరి చెట్లను అటవీశాఖ అధికారులు ప్రస్తుతం నరికేస్తున్నారు. నరికిన చెట్లను విక్రయించడానికి లారీలు,ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్తుండగా గిరిజనులు అడ్డుకున్న సంఘటన గురువారం తొట్టంబేడు మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో పచ్చదనం పెంచాలనే ఆశయంతో అటవీ సమీప గ్రామాల్లో వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్) ఏర్పాటు చేశారు. అటవీశాఖ, వన సంరక్షణ సమితి ఉమ్మడిగా రిజర్వు అటవీ ప్రాంతంలో నీలగిరి మొక్కలు పెంచారు. ఈ నీలగిరి మొక్కలు పెట్టి సుమారు రెండు దశాబ్దాలు కావడంతో ప్రస్తుతం కోతకు వచ్చాయి. ఈ చెట్లను కోయాలంటే వన సంరక్షణ సమితి వారు తీర్మానం చేసి సంతకాలు చేయాల్సి ఉంది. అయితే వీఎస్ఎస్ సభ్యుల తీర్మానం లేకుండానే నీలగిరి చెట్లను కోసి అమ అమ్మేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. తొట్టంబేడు మండలంలోని గొట్టిపూడి అటవీ ప్రాంతంలో 12హెక్టార్లు, పిల్లమేడు పరిధిలో రెండు చోట్ల సుమారు పది హెక్టార్ల విస్తీర్ణంలో నీలగిరి మొక్కలు పెంచారు. ఇవి కోత దశకు రావడంతో ప్రస్తుతం వీటిని నరికేస్తున్నారు. నరికిన నీలగిరి కొయ్యలను తొట్టంబేడు, శ్రీకాళహస్తి మండలాల పరిధిలో గల ప్రైవేటు పరిశ్రమలకు విక్రయిస్తున్నారు. ఇది తెలుసుకున్న గొట్టిపూడి గిరిజన కాలనీ వాసులు నీలగిరి కొయ్యలను తరలించే వాహనాలను అడ్డుకున్నారు. వన సంరక్షతణ సమితి సభ్యుల నుంచి తీర్మానం లేకుండానే నీలగిరి చెట్లను నరికేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో పెంచిన మొక్కలు విక్రయిస్తే వచ్చే ఆదాయంలో 50శాతం ఆ గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయాల్సి ఉంది. మిగిలిన 50శాతం అడవుల అభివృద్ధికి ఖర్చు చేయాలి. అయితే అటవీశాఖ అధికారులు ఈ విషయం వన సంరక్షణ సభ్యులకు చెప్పకుండానే నీలగిరి చెట్లను నరికి విక్రయించడానికి తీసుకెళ్తుండటంతో గిరిజనులు, వన సంర క్షణ సభ్యులు అడ్డుకున్నారు. రిజర్వు అటవీ ప్రాంతంలో పెంచిన చెట్లను కోసే చోట అటవీశాఖ ఉద్యోగులు లేకపోవడం కూడా అను మానాలకు తావిస్తోందని గిరిజనులు అంటున్నారు. ఈ విషయమై శ్రీకాళహస్తి అటవీశాఖ రేంజర్ లోకేష్‌ను వివరణ కోరగా... వన సంరక్షణ సభ్యుల నుంచి తీర్మానం తీసుకున్న తరువాతనే నీలగిరి చెట్లను కోస్తున్నామన్నారు. ఈ కొయ్యలను విక్రయించిన తరువాత వచ్చే సొమ్మును డీఎఫ్ వో ఖాతాలో జమ చేస్తారన్నారు. ఆ తరువాత ఇందులో సగం సొమ్మును వనసంరక్షణ సమితి ఖాతాలో జమ చేసి గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. తొట్టంబేడు మండలంలో ఇలా చేస్తున్నారో లేదో తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని ఫారెస్టు రేంజర్ ఆఫీసరు లోకేష్ తెలిపారు. కాగా వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో పెంచిన నీలగిరి చెట్లను అన్ని చోట్ల ఇలాగే కోసేస్తున్నట్లు తెలిసింది. దీని వెనుక అధికార పార్టీకి చెందిన ఓ నేత హస్తం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు

ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటా : పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గత ఐదేళ్ల నుంచి చేస్తున్న ప్రజా ఉద్యమాలకు, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరామని పలువురు అన్నారు.తిరుపతి రూరల్ మండలం, తనపల్లిలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం పులివర్తి నాని సమక్షంలో టి.వెంకట ముని ఎక్స్ వార్డ్ మెంబర్, పి.ఓబులేసు రిటైర్డ్ సిఐ, ఎస్.ప్రసాద్, పి.వెంకటేష్, కే.సూరి, ఈ.వెంకటేష్, పి.శ్రీధర్ రెడ్డి, సీఎం చంద్రబాబు, టీ.ప్రసాద్, బి.సూరిబాబు, ఎం.రమణ, యన్.నాగరాజు, ఎం.మురుగేష్, వై.రఘు, టి.లక్ష్మీదేవి ఎక్స్ వార్డ్ మెంబర్, ఈ.గౌరీ, ఎస్.సంధ్య, ఏ.విజయలక్ష్మి, జి.రాజి, ఎం.పద్మమ్మ, ఎస్.లత, పీ.తులసి, కే.భారతమ్మ, ఏ.లక్ష్మి, కె.లక్ష్మి, కె.నాగమణి, ఎం.సావిత్రమ్మ, కే.రాజమ్మ వీరితో పాటు మొత్తం 35 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పులివర్తి నాని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను అందరికీ అందబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పూర్తి అభివృద్ధి చేస్తామని బరోసా ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి సూచించారు.

గ్రామాల్లో ఎస్సై విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారి సత్రం మండల పరిధిలోని గ్రామాల్లో ఎస్సై తిరుమలరావు అతని సిబ్బందితో వారం రోజులు నుండి అనుమానం ఉన్న ప్రతి చోట విస్తృత తనిఖీలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పల్లెలపై నిఘా ఉంచారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనను చోటుచేసుకోకుండా ముందస్తు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై జై తిరుమలరావు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా మద్యం, ఇతర సామాగ్రిలు డబ్బు తదితర వస్తువులు ఏదైనా అధికంగా ఉంటే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారిని గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. మండలంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

నేత్ర దానం చేయండి

విశాలాంధ్ర -తిరుపతి : ఎస్.వి.వైద్య కళాశాల రుయా ఆసుపత్రి లో చనిపోయిన తర్వాత నేత్రలు దానం చేయడానికి ముందుకొస్తున్న వారి కుటుంబ సభ్యులు. గురువారము ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి లో ఏ . దొరయ్ రాజ్ కిడ్నీ సంబంధిత వ్యాధి తో చికిత్స పొందుతూ మరణించారు, చనిపోయిన ఏ . దొరయ్ రాజ్ సుమారు 60 సంవత్సరాలు , కొంగారెడ్డిపల్లి, సంబయ్యి కండ్రిగ,చిత్తూరు జిల్లా, ప్రాంతానికి చెందిన వ్యక్తి. రుయా ఆస్పత్రి లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఆయన భార్య తన భర్త నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావడం జరిగినది.రుయా కంటి విభాగము విభాగాధిపతి డా చలపతి రెడ్డి అధ్వర్యంలో నేత్రాలను సేకరించి నేత్ర విభాగ, నేత్ర నిధి బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగినది.నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు, చనిపోయిన వ్యక్తి భార్య ఏ. ధన లక్ష్మి, సమ్మతితో ఆయన నేత్ర లు తీసుకోవడం జరిగినది. వెంటనే నేత్ర విభాగ టెక్నీషియన్ ఎస్ .రమేష్, నేత్రాలను సేకరించి, నేత్ర బ్యాంకులో భద్రపరచడం జరిగినది.తన తదనంతరం అవయవ దానాలకు, నేత్ర దానాలకు , ముందుకు రావడం జరుగుతు న్నది.కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో నేత్రాలను సేకరించడం జరుగుతున్నది, అని నేత్ర విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి తెలిపారు.రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ .జి.రవి ప్రభు , మాట్లాడుతూ.వారి కుటుంబ సభ్యులు, ఈ విధంగా ప్రభుత్వ వైద్యశాలలకు నేత్రాలు, అవయవాలు దానం చేయడం వలన పేద రోగులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఈ అవయ వాలను వారికి ఉచితముగా అమర్చడానికి ఇలాంటి అవయవ దానాలు ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.పుర ప్రజలు ఎవరైనా నేత్ర దానం చేయాలంటే ఈ క్రింది ఫోను నెంబర్ కు సంప్రదించవచ్చును ,సెల్ నెంబర్: 8500880126, ఈ కార్యక్రమంలో ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎస్ .రమేష్,మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర.ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు.

రత్నం స్కూల్స్ అధినేతకు మాజీ ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర - గూడూరు : నెల్లూరులో మృతి చెందిన ప్రముఖ విద్యాసంస్థ రత్నం స్కూల్స్ అధినేత కేవీ. రత్నం భౌతికకాయానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో కలసి గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ నివాలర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత కేవీ. రత్నంకు చెందిందన్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలన్నారు. వారి వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి

పోలింగ్ బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి : తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సీఎం జగనన్న విజయం చరిత్రలో నిలిచేలా ప్రజలు తీర్పు ఉంటుందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టనున్నారని స్పష్టం చేశారు.గురువారం తుమ్మలగుంటలో చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్సీపీ నాయకులతో సమావేశం అయ్యారు.పోలింగ్ బూత్ కమిటీల బలోపేతం,ప్రభుత్వ పథకాల పనితీరు,సీఎం జగనన్న అమ లు చేసిన పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడం తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఒక్క వైఎస్ఆర్సీపీతోనే సాధ్యమని తెలిపారు.గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు.ప్రజలకు అత్యవసరమైన విద్య,వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలియజేశారు.అమ్మ ఒడి,విద్యా దీవెన,విద్యా కానుక, వసతి దీవెనలతో పాటు నాడు - నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. ఆసుపత్రుల ఆధునీకరణ కూడా చేపట్టారని వివరించారు.మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించారన్నారు.ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందే విధంగా అవకాశం కల్పించారని వెల్లడించారు. సీఎం జగనన్న ప్రభుత్వం అమలు చేసిన పథకాలను,అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కమిటీల నియామకం పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ఈ మేరకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గం పరిధిలోని వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు టౌన్, రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం గురువారం మండలంలోని తిప్పవరప్పాడు గ్రామ చర్చి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరుకు చెందిన థీం బైబిల్ కాలేజ్ ఫౌండర్ పాస్టర్ బక్కా రత్న శేఖర్ దేవుని సేవలో దైవ సేవకుల పాత్ర గురించి వివరించారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ఏర్పడి 13 ఏళ్లుగా దేవుని కార్యక్రమాలు, పేద క్రైస్తవులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అభినందించారు. ఈ సమావేశంలో చెన్నూరు గ్రామ మాజీ సర్పంచ్ తోడేటి శివకుమార్, గూడూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి కోటేశ్వరరావు, గూడూరు టౌన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేల్పుల ప్రభుదాస్, అసోసియేషన్ సభ్యులు డేవిడ్ రాజు, కొర్నేలి, జయరాజ్, ఆనందరావు, రమేష్, విజయకుమార్, నాగరాజు, శ్రీనివాసులు, విజయ్ పాల్గొన్నారు.

పుత్తూరు హైవే జంక్షన్‌లో వాహనాలు తనిఖీ సిఐ ఓబులేష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు చెన్నై జాతీయ రహదారి మార్గమధ్యలో వెళ్తున్న వాహనాలని అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసి చేస్తున్న పుత్తూరు సిఐ ఓబులేష్ గురువారం సాయంత్రం పుత్తూరు బైపాస్ జంక్షన్ వద్ద ఎన్నికలు సమీఎ ిస్తున్న వేళ నిబంధనలకు లోబడి నగదు నగలను తీసుకెళ్లాల న్నారు ఒకవేళ నిబంధనలకు మించి నగులుగాని నరుదు గాని తీసుకెళ్లలాగుంటే వాటికి కచ్చితంగా రికార్డు ఉండాలనేసి చెప్పారు ఎలాంటి ఆధారం లేకుండా నగదు కానీ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనాలకి ఆటో ద్విచక్ర వాహనాలను కూడా రికార్డులు .లైసెన్స్ క్షుణ్ణంగా పరిశీలించి తర్వాత రికా ర్డులు సక్రమంగా లేకపోతే జరి మానాలు వేసి రిసిప్ట్ అందిస్తు న్నారు ఈ కార్యక్రమంలో పుత్తూరు టౌన్ ఎస్ఐ వెంకట మోహన్, ఏఎస్ఐలుడిబి రాజుభాస్కర్ ,కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పౌరులందరినీ ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలి

- స్వీప్ శిక్షణలో మండల సోషల్ మీడియా నోడల్ అధికారి హరీష్

విశాలాంధ్ర- సత్యవేడు: అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని సత్యవేడు మండల సోషల్ మీడియా నోడల్ అధికారి హరీష్ కోరారు.గురువారం ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు అక్షరాస్యత,ఎన్నికల ప్రక్రియకు ఓటర్లను సంసిద్ధం చేయడంపై(స్వీప్) పంచాయతీ సెక్రటరీలకు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా నోడల్ అధికారి హరీష్ పలు అంశాలను ప్రస్తావించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రాథమిక పరిజ్ఞానాన్ని ఓటర్లకు అందించాలని ఉద్దేశంతో స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు.తద్వారా ఎన్నికల సమయంలో సమాచారంతో కూడిన నిర్ణయాన్ని ఓటర్లకు తీసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. దీంతోపాటు ఎన్నికల సంఘం తీసుకొచ్చిన సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రచారంలో,ఎన్నికల సమయంలోనూ చోటు చేసుకునే అవకతవకలపై సంబంధిత జిల్లా ఎన్నికల అధికారికి,రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లోనే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు.సి విజిల్ యాప్ పై ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలపై ఉందన్నారు.అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగితే దీనిపై ఎలా ఫిర్యాదు చేయాలో ఓటర్లకు అవగాహన కల్పించా లన్నారు ఇప్పటికే దీని సంబంధించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి కమిటీలు ఏర్పాటయిందన్నారు. అలాగే వృద్ధులకు,వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకునే విసులుబాటు వచ్చిందన్నారు.ఇదేగాక ఫేస్బుక్, ట్విట్టర్,ఇంస్టాగ్రామ్ తదితర మాధ్యమం ద్వారా స్వీప్పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.అన్ని ఈవెంట్‌లు కార్యాచరణలను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో సంగ్రహించడానికి భారత ఎన్నికల సంఘం వెబ్ ఆధారిత పరిష్కారాన్ని అభివృద్ధి చేసిందన్నారు. ఇది భారతదేశంలో ఓటరు విద్య మరియు ఎన్నికలలో పాల్గొనడంపై సమాచారం మరియు వనరులను అందిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఈ పోర్టల్ 2009లో ప్రారంభమైఇంగ్లీష్,హిందీ వంటి భాషల్లో ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు.ఓటర్లకు ఎన్నికల ప్రక్రియ గురించి అవగాహన కల్పించడానికి వారి అవగాహనను పెంచడానికి వివిధ రీతుల మీడియా ద్వారా చేరుకునే బహుళ-జోక్య కార్యక్రమాలను నిర్వహించడానికి స్వీప్ విభాగం ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.ఈ శిక్షణా కార్యక్రమానికి సత్యవేడు పంచాయతీ సెక్రటరీ మునిర వికు మార్, ఇరుగుళం సెక్రటరీ ప్రకాష్,మాధవి,కుముద, యుగంధర్, లీలామాధవ్,లోకేశులు,రమణమూర్తి,జలజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులే :నారా లోకేష్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు (జే ఎం సి) అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న లోకేష్‌ను తిరుపతి జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్య ర్థి ఆరణి శ్రీనివాస్ కలిశారు. తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం మారుతుందని కొందరు సాగి స్తున్న ప్రచారానికి లోకేష్ ఫులుస్టాఫ్ పెట్టారు. తిరుపతి నియోజకవర్గం ప్రజలతో మమే కమై ప్రచారాన్ని ఉధృతం చేయాలని ఆరణి శ్రీనివాసులు కు లోకేష్ దిశా నిర్దేశం చేశారు. తిరుపతి టిడిపిలో తలెత్తిన గందర గోళం త్వరలో సర్దుమనుగుతుందని ఆరణి కి లోకేష్ భరోసా ఇచ్చారు. లోకేష్ భరోసా తో ఆరణి శ్రీనివాసులు ప్రచారం పై ఫోకస్ పెట్టారు.

నారా లోకేష్‌ను కలసిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను గురువారం రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. నారా లోకేష్, బ్రాహ్మణి దంపతుల కుమారుడు దేవాన్ష్ జన్మదినం పురస్కరించుకుని నారా భువనేశ్వరి కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సంగతి తెలిసిందే. వీరందరూ తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కోసం రేణిగుంటకు విమానాశ్రయానికి రాగా అక్కడ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కలిశారు. నారా లోకేష్ ను కలంకారీ వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నారా లోకేష్ కలిసిన సింగంశెట్టి సుబ్బరామయ్య

విశాలాంధ్ర -తిరుపతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ని తిరుమల లో రాష్ట్ర పంచా యతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య కలిసి నారా దేవాన్ష్ కి జన్మదిన శు భాకాంక్షలు.తెలియజేసి నారాలోకేష్ బాబుకి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కేశవులు, వెంకట ముని,సురేష్,తదితరులుపాలుగోన్నారు.

వాలంటీర్ ను విధుల నుండి తొలగింపు

విశాలాంధ్ర -చిత్తూరు : గుడిపాల మండలం రామ భద్ర పురం క్లస్టర్-5 వాలంటీర్ పి.రోహిత్ ను విధుల నుంచి తొలగించినట్లు జిల్లా కలెక్టర్ ష న్మోహన్ ఒక ప్రకటన తెలిపారు. వాలంటరీ రోహిత్ ఎన్నికల ప్రచారం లో పాల్గొని ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన కారణం గా విధుల నుండి పూర్తిగా తొలగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కన్వీనర్ ఆధ్వర్యంలో పనిచేస్తాం

- వైఎస్ఆర్సిపి యువత

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలో జరుగు మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సభా కార్యక్రమాన్ని మండల పార్టీ కన్వీనర్ ఆరణి విద్యానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేస్తామని వైఎస్ఆర్సిపి యువ నాయకులు నంది మోనిష్ రెడ్డి,చిట్టిబోయిన కిరణ్ యాదవ్ గురువారం మండల పార్టీ కన్వీనర్ నివాసంలో యువకులు ప్రత్యేకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఆయనకు 'వెన్నుముకలా 'నిలబడి రెండోసారి ముఖ్యమంత్రి చేయడానికి యువకుల వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రతి పని మండల కన్వీనర్ ఆదేశాల మేరకు శిరసా వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకయ్య ,మహేష్, పవన్, ముక్క, పెద్ద ఎత్తున యువకులు ఆయన కలిశారు. జే సి ఎస్ కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి యువతులు కలపడంలో ఎంతో కృషి చేశారు.

ఎమ్మెల్యేగా ఒక్కసారి ఆదరించండి

- డాక్టర్ థామస్ సంక్షేమంలో టిడిపిలోకి యువకులు చేరిక

విశాలాంధ్ర - కార్వేటినగరం : జిడి నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ ఆధ్వర్యంలో గురువారం సురేంద్ర నగరం పంచాయతీ దాసరిగుంట(రెడ్డిండ్లు) గ్రామంలో 15 మంది యువకులు టిడిపిలో చేరడంతో, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ తెలుగుదేశం పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పరిశ్ర మలు వస్తుందన్నారు. డాక్టర్ థామస్కో ఇంటింట కర్పూర హారతులు పట్టి ఆదరించారు. గంగమ్మ గుడి వద్ద భక్తులు పూజలు చేసి డాక్టర్ థామస్ ఆశీర్వదించారు.ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ 2024 లో రాష్ట్రంలో టిడిపి, జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులు గెలవడం ఖాయమన్నారు. అదేవిధంగా మేనిఫెస్టో పెట్టిన సూపర్ సిక్స్ ఓటర్లు ఎంతోగానో ఆకట్టుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో అవినీతి, అక్రమ కేసులు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు.జిడి నెల్లూరు నియోజకవర్గంలో 2024 లో టిడిపి జెండా ఎగరవేసిన చూడాలని కార్యకర్తలకు పిలువునిచ్చారు.ఇంటింటా ప్రచారంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఆదరించాలని ఓటర్లను కోరారు. 2024 లో దేశంలో బిజెపికి 400 సీట్లు వస్తుందని మరల నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నిషిద సురేంద్ర రాజు అన్నారు. రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ థామస్ గెలుస్తారని జీడి నెల్లూరు జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ అన్నారు.సురేంద్ర నగరం, సురేంద్ర నగరం ఏ ఏ డబ్బ్యూ, దళితవాడ లో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్,కార్యదర్శి రాజేంద్రరెడ్డి, బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాక కార్యదర్శి బిగల రమేష్, మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు, తిరుమల నాద్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, టిడిపి నాయకులు సోమశేఖర్ యాదవ్,ధనంజయరాజు, శ్రీనివాస నాయుడు,గోవర్ధన్ నాయుడు, శ్రీనివాసులు,బాలాజీ, చెంగల్రాయలు,సందని, షబ్బీర్, సుబ్రమణ్యం, దాసరి గణేష్,నిధి,యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యంతో సామాజిక చైతన్యం

విశాలాంధ్ర - గంగవరం : సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావడం సులభమవుతుందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు లు వి. తులసి నాథం నాయుడు అన్నారు. గురువారం అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని కళామందిరంలో కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరపు విత్తులు నోటి ఊహలతో సాగు చేసేవాడు కవి అన్నారు. సాహిత్యం చదవడం బాగా తగ్గిపోయిందన్నారు. కవులు, రచయితలు సాహిత్యాన్ని నేటి తరం చదివేవిధంగా, తద్వారా బాషను బ్రతి కించుకున్న విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మొహిద్దీన్, చంద్రశేఖరయ్య, సంస్థ కార్యదర్శి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పిఓ, ఏపిఓ లకు సులూరుపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సులూరుపేట ఆర్డీఓ చంద్రముని, డిడి సోషల్ వెల్ఫేర్ చెన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట తాసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎలక్షన్లపై అధికారులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట, తడ, దొరవారిసత్రం ఓజిలి ,నాయుడుపేట, పెళ్లకూరు మండల తాసిల్దారులు సూళ్లూరుపేట అర్బన్ మున్సిపల్ కమిషనర్లు గంగా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

రత్నంకు నివాళ్ళు అర్పించిన కురుగొండ్ల రామకృష్ణ

విశాలాంధ్ర - వెంకటగిరి : నెల్లూరు నగరంలో నందు రత్నం స్కూల్స్ వ్యవస్థాపకులు, విద్యావేత్త రత్నం నిన్నటిరోజు స్వర్గస్తులైనందున ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ కొండే పాటి గంగాప్రసాద్ మరియు పెంచలకొన దేవస్థాన కమిటీ మాజీ ఛైర్మన్ తానాంకి నానాజీ తో కలిసి నివాళీలు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శి ంచిన నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంఛార్జీ వర్యులు కురుగొండ్ల రామకృష్ణ.

వార్డు సచివాలయాలకు హైసెక్యూరిటీ సర్టిఫికెట్లు

విశాలాంధ్ర -చిత్తూరు : వార్డు సచివాలయాల ద్వారా అందించే వివిధ సర్వీసులకు సంబంధించి వినియోగించే హైసెక్యూరిటీ సర్టిఫికెట్లను కమిషనర్ అరుణ పంపిణీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో రాజకీయ పరమైన లోగోలు లేకుండా ఉన్న హై సెక్యూరిటీ సర్టిఫికెట్లను వినియోగించాలన్నారు. వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే సర్వీ సులకు ప్రస్తుతం పంపిణీ చేసిన హైసెక్యూరిటీ సర్టిఫికె ట్లని వినియోగించాలని ఆదేశించారు. గురువారం ఈ హైసెక్యూటీ సర్టిఫికెట్లను వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులకు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగన్ సంక్షేమ పథకాలే గెలుపుకు నాంది

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేష్



విశాలాంధ్ర - సత్యవేడు : సత్యవేడు నియోజ కవర్గం పరిధిలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల బహిరంగ సభలు, సమావే శాలు ఏర్పాటు చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ జడ్పిటిసిలు, ఎంపీపీలు తోపాటు,మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వ యంతో పలుచోట్ల సభలు సమావేశాలు ఏర్పా టు చేయడం జరిగిందని సత్యవేడు నియోజ కవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకతోటి గురు వారం తెలియజేశారు. ఈ బహిరంగ సభకు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి తోపాటు తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, మంత్రులు, ఎమ్మెల్యేలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా నారాయణ వనం సొరకాయల స్వామి కళ్యాణ మండపం వద్ద, విచ్చాటూరు గ్రౌండ్ నందు, కె.వి పురం మండలంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఉన్న పాల కేంద్రం వద్ద, వరదయ్యపాలెం మండలంలో బస్టాండ్ వద్ద, బుచ్చినాడి కండిగ ఎస్బిఐ బ్యాంకు దగ్గర, సత్యవేడులో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో ఉన్న జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సైనికులాగా పార్టీ కోసం అందరూ సమన్వ యంతో బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉండి సత్యవేడు లోనే కాపురం ఉండి అందరికీ అందు బాటులో ఉంటానని తెలియజేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఒక కుటుంబం లాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ నడుం బిగిం చాలని రాజేష్ కోరారు. సత్యవేడు నియోజక వర్గంలో జరుగునున్న బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కలిసిన రాజేష్ సత్యవేడు నియోజకవర్గంలో శుక్రవారంనరిగే బహి రంగ సభలకు హాజరుకావాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకతోటి.రాజేష్ ఎర్రతీ పల్లెలోమర్యా దపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు బీ రేంద్ర వర్మ, భాను ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

మోహిత్‌ను మీ బిడ్డగా ఆశీర్వదించండి

'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : "జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి దారుల ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీ మణి చెవిరెడ్డి లక్ష్మీ వెల్లడించారు. చంద్రగిరిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి తన కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా ప్రజలను బావిస్తూ అడగకుండానే అన్నీ చేశారన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో జనం ముందుకు వచ్చి ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్ ను నిండు మనస్సుతో మీ బిడ్డగా ఆశీర్వది ంచి ఎమ్మెల్యేగా ఆదరించాలని.. ఆమె అభ్యర్థించారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీలో 'మీతోనే..మీ మోహిత్ ' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 978 కోట్లతో పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ మరింత ఉత్సాహాన్ని తెచ్చిందన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మీ చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్ ను ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు. మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక మహిళలు చెవిరెడ్డి లక్ష్మీతో కలిసి గ్రామ దేవతల కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండుటెండలో దాహార్తిని తీర్చేందుకు మంచినీటి చలివేంద్రం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండుతున్న ఎండలలో దాహార్తిని తీర్చే చల్లని మంచినీటి చలివేంద్రం, జాతీయరహదారిపై వరగలి అడ్డరోడ్డులో రాజనేని శ్రీనివాసులునాయుడు దాత్రుత్వంతో గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా, చిల్లకూరు పోలీసు స్టేషన్ ముందు గూడూరు పట్టణంలోని జనసంచారం ఉన్న ముఖ్య కూడలి ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది అని రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు అద్యక్షులు రాజనేని విచ్చయ్య నాయుడు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే మంచిపనులు చేసేందుకు తమ కుమారుడు శీనయ్య ట్రస్ట్ ఏర్పాటు చేసారన్నారు. సమాజానికి తమవంతు సేవ చేస్తూ ముందుకుపోతున్నామన్నారు. చల్లని మజ్జిగ పంపిణీచేశారు. ట్రస్టు కార్యదర్శి రాజనేని రామయ్యనాయుడు, సభ్యులు బాబు, భాస్కర్, చంద్రయ్యనా యుడు, వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేనిశ్రీనివాసులు నాయుడు క్రమం తప్పకుండా పలుసంవత్సరాలుగా చలివేంద్రంల ద్వారా మంచినీటి పంపిణీ ఏర్పాట్లు కొనసాగిస్తున్నారు.

నీరందించకపోతే మున్సిపాలిటీని ముట్టడిస్తాం

: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టి గూడూరు పట్టణ ప్రజలకు తాగునీరు ఇవ్వకపోతే ప్రజలతో కలసి బిందెలతో మునిసిపాలిటీని ముట్టడిస్తామని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు. నిర్బంధ పన్ను వసూళ్ళు అయితే చేస్తారు కానీ మంచినీళ్లు మాత్రం ఇవ్వరా? అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పైప్ లైన్ పనులు చేపట్టి 24 గంటల్లో మంచినీరు సరఫరా చేయాలని కోరారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ మహిళలతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

వైసీపీ ప్రచారంలో గ్రామ వాలంటరీ, కండక్టర్

విశాలాంధ్ర - ఏర్పేడు: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం రావిళ్ళ వారి కండ్రిగ గ్రామ పంచాయతీ లో గురువారం వైసీపీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి ఎన్నికల ప్రచారంలో గ్రామ వాలంటరీ వి.లత, ఎపిఎస్ఆర్టిసి సంబందించిన శ్రీకాళహస్తి డిపో కండక్టర్ వి. మురళి పాల్గొన్నారు.

పేదల ప్రత్యక్షదైవం... సీఎం జగన్

- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేదల ప్రత్యక్ష దైవంగా సీఎం జగన్మోహన్ రెడ్డి నిలిచారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్సీపీ 175/175 స్థానాల్లో విజయకేతనం ఎగుర వేయాలని ఆకాంక్షిస్తూ వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి చేపట్టిన బైక్ యాత్ర గురువారం చంద్రగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం జగనన్న స్ఫూర్తితో తన వ్యక్తిగత చరిష్మా తో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని అమర్నాథ్ రెడ్డి కొనియాడారు. ఆయన తనయుడిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి కోటపై వైఎస్ఆర్సీపీ జెండాను తప్పక ఎగురవేస్తారాని తెలియజేశారు. తిరుగులేని మెజారిటీ ఖాయమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అమర్నాథ్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. వైఎస్ఆర్సీపీ విజయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పర్యటించేందుకు చేపట్టిన బైక్ యాత్ర సాహసోపేతమైందని ప్రశంసించారు. మీ బైక్ యాత్ర విజయవంతం కావాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆకాంక్షించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే సీఎం జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

"సామాజిక చైతన్య గొంతుక-నాగలి కూడా ఆయుధమే"

- ఆచార్య పి.సి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - తిరుపతి: ఈతరం కవితా వేదిక ఆధ్వర్యంలో నాగలి కూడా ఆయుధమే కవి కొమ్మవరపు విల్సన్ రావుగారి కవితా సంపుటి పరిచయ సభ విజయవంతంగా జరిగింది.తిరుపతిలోని యూత్ హాస్టల్ వేదికగా జరిగిన నాగలి కూడా ఆయుధమే పుస్తక పరిచయ సభకు ముఖ్య అతిథిగా భూమన్,ప్రధాన సమీక్షకులుగా ఆచార్య పి.సి వెంకటేశ్వర్లు గారు,విశిష్టత అతిథిగా డా.వై సుభాషిణి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఈతరం కవితా వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు వహించిన ఈ సభలో సమకాలీన సామాజిక వాస్తవిక అంశాల్ని, గురించి, మానవీయ విలువలు గురించి మాట్లాడిన కవిత్వంగా పేర్కొన్నారు. కార్యక్రమం ముఖ్య అతిథిగా వచ్చిన భూమన్ మాట్లాడుతూ మానవ చైతన్యాన్ని కాంక్షిస్తున్న కవిగా విల్సన్ ని అభివర్ణించారు.ఆత్మీయ అతిధులు డా.వై.సుభాషిణి అమానవీయత మీద ఎక్కుపెట్టిన కవితాస్త్రం గా అన్నారు. ప్రధాన సమీక్షకులుగా ప్రసంగించిన ఆచార్య పి.సి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమకాలీన సామాజిక చైతన్య గొంతుక నాగలికూడా ఆయుధమే కవితా సంపుటి అని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులు గా కథలుకు ఆర్.సి.కృష్ణ స్వామి రాజు, పల్లిపట్టు నాగరాజు,డా. కొత్వాలు అమరేంద్ర పాల్గొన్నారు. నగరంలోని సాహితీవేత్తలు సాకం నాగరాజ గారు,డా.రాసాని గ్యారీ,మూరిశెట్టి గోవింద్, డా.మన్నవ గంగాధర, ఆకుల మల్లేశ్వర రావు ఆచార్య దామోదరనాయుడు ,అంకమనాయుడు వంటి ప్రముఖుల మధ్య సభ అత్యంత ఉత్సహంగా, విజయవంతంగా జరిగింది.

వాహన తనిఖీలలో రసీదు లేని చీరలు

విశాలాంధ్ర - సోమల : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ప్రకటన అనంతరం అధికారులు తనిఖీ లు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో సోమల మండలం ఎస్.ఐ. నరసింహులు మరియు తమ యొక్క సిబ్బంది గత రాత్రి పుంగనూరు నుంచి తిరుపతి రోడ్డులో వాహనాలు తనిఖీ లను చేపట్టారు. ఈసందర్భంగా కర్ణాటక రిజిస్ట్రేషన్ నెంబర్ గల కారును అపి తనిఖీ చేశారు. ఈ తనిఖీ లలో పీలేరు కు చెందిన మహిళలు తమతో పాటు రశీదుకు లేని సుమారు 100నుండి 200లోపు చీరలు వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలో ఈ సమాచారం ను ఎస్.ఐ.నరసింహులు పై అధికారులుకు తెలిపారు. ఆయన సోమల పోలీస్ స్టేషన్‌కు చేరుకొని మహిళలు ను విచారణ జరపగా ఇంటిలో కొందరు వ్యాపారం కోసం అని తెలుపగా కొందరు ఇంటిలో శుభకార్యములు కొరకు పీలేరు కు తీసుకొని వెళుతున్నట్లు తెలిపారని సమాచారం. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో సరైన రికార్డు లను చూపనందుకు గాను కారును మరియు చీరలు స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ.కృష్ణా రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముగిసేవరకు తరచు తనిఖీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈక్రమంలో ఎవరైనా వస్తువులును, ఆభరణాలు, డబ్బు లు వాహనాల లో సరైన రికార్డులను వెంట ఉండాలన్నారు. లేకపోతే ఎన్నికల నియమ నిబంధనలను లోబడి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేటి సమాజానికి యువత అవసరం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-15, దత్త గ్రామమైన మల్లంగుంటలో గురువారం రోజున (21-03-2024)ఇంజనీరింగ్ ఈసీఈ వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారిని డా.డి.యువశ్రీ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా నెహ్రూ యువజన సేవాసంఘం అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి విచ్చేసి నేటి సమాజంలో యువత నిర్వహించాల్సిన విధులు గురించి తెలియజేసారు. సమాజ కార్యక్రమాల్లో యువత ఎలా పాల్గొనాలో చెప్పి ప్రోత్సహించారు. తదనంతరం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్రం విభాగం నుంచి విద్యార్థులు విచ్చేసి బాలల హక్కులు, సైబర్ క్రైమ్, ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించారు.

దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా వెంకన్న సన్నిధిలో పూజలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల లో గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసారు సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యులు సుమన్ కుమార్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ . భువనేశ్వరి వారి కుటుంబ సభ్యులకి వారు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా తులసి యాదవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాలసముద్రం: మండల వైసిపి అధ్యక్షులు తులసి యాదవ్ వేడుకలు గురువారం నాడు ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తులసి యాదవ్ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నా తండ్రి పులివర్తి నానికి ఒక్క అవకాశం : వినీల్

విశాలాంధ్ర - చంద్రగిరి: తన తండ్రి చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వాలని పులివర్తి వినీల్ ఓటర్లను అభ్యర్థించారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన చంద్రగిరి మండలం, పిచ్చినాయుడు పల్లె పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు వల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఇరు పార్టీల నాయకులు పులివర్తి వినీల్ కు ఘన స్వాగతం పలికారు. వినీల్ ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని నా తండ్రి పులివర్తి నానిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని10వేల మంది యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. అందుకు తగిన ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. అన్ని వర్గాల అభ్యున్నతి, నియోజకవర్గ అభివృద్ధికి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివర్తి నానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినుతకు జనసేన అధిష్ఠానం పిలుపు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటాకు అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. అధిష్ఠానం పిలుపు మేరకు శుక్రవారం ఆమె మంగళగిరి లోని జనసేన ప్రధాన కార్యాలయానికి వెళ్లనున్నారు. శ్రీకాళహస్తి కూటమి అభ్యర్థిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ప్రకటించిన తరువాత వినుత కోటా అసంతృప్తిగా ఉన్న సంగతి తెలిసిందే. వినుతను మాట్లాడటానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ తరుణంలో అధిష్ఠానం నుంచి వినుతకు పిలుపు రావడంతో ఏం జరుగుతుందోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వినుతను బుజ్జగించడానికే జనసేన అధిష్ఠానం ఆమెను పిలిపించినట్లు తెలుస్తోంది.

టిడిపి నాయకుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం 24 పంచాయితీల గ్రామ నాయకులుతో మండల నాయకులు సమీక్షా సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి రెడ్డి, మండల టిడిపి ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య, కార్యదర్శి దేవేందర్ రెడ్డి, పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు బెన్నీ, టిడిపి నాయకులు జి.రామకృష్ణ ,పోలయ్య మొదలైన నాయకులు గత రెండు రోజుల క్రితం ఎండి సిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తమ పార్టీ నాయకులపై చేసిన విమర్శలు తన స్థాయికి తగినవి కావని ఎలాంటి సవాలనైనా ఎదురుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు.ఎన్నికలు ఎంతో కాలం లేదని తమ సత్తా ఏందో చూపిస్తామని, వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వేలూరు మురళీకృష్ణారెడ్డి, దేవ రెడ్డి నాగేంద్ర రెడ్డి, పేరం రమేష్ నాయుడు, హరి నాయుడు, యుగంధర్, గురవయ్య, కె.వి నాయుడు, నూతల పార్టీ ప్రసాద్ నాయుడు, సుబ్రమణ్య రెడ్డి, ప్రసాద్ రాజు, ఆరూరు సుబ్రహ్మణ్యం, బాలరాజు, కే సురేష్, సిద్దిల్ నాయుడు, కందమూడి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: మండలం లోని తీర్థం పంచాయతీ పరిధిలో ఉన్న రిజ్వాన 18సం, ఎం కొత్తూరు పంచాయతీ పరిధిలోని రామసముద్రం లేట్ కృష్ణప్ప కుమారుడు రూపేష్ 23.సం. వీరు ఇరువురు కొంతకాలంగా ప్రేమించుకున్నారు.మూడు రోజుల క్రితం అమ్మాయి,అబ్బాయి పెళ్లి చేసుకుని కుటుంబ సభ్యులకు తెలియపరచగా రిజ్వాన కుటుం బ సభ్యులు వివాహానికి నిరాకరించారు. దీంతో రక్షణ కోసం స్థానిక పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. అమ్మాయి అబ్బాయి మేజర్లు కావడంతో వారి కుటుంబ సభ్యులకు సర్ది చెప్పి వారు చేసుకున్న వివాహానికి సంప్రదాయపరంగా తీర్థం గ్రామ పెద్దలు రామసముద్రం గ్రామ పెద్దలు కలిసి సంప్రదించుకొని అమ్మాయి,అబ్బాయి కలిసి ఉండేలా తీర్మానించినట్లు పెద్దలు తెలియపరిచారు.

ఈనెల 24, 25వ తేదీల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

- మార్చి 24వ తేదీ ఉదయం 5 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు
25 ఉదయం 5 నుండి 11 గంటల వరకు మాత్రమే భక్తులకు అనుమతి
- ముక్కోటికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఉత్సవం మార్చి 24, 25వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి మార్చి 24వ తేదీ ఉదయం 5 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు, మళ్లీ మరుసటి రోజైన మార్చి 25వ తేదీన ఉదయం 5 నుంచి 11 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సింది వస్తుంది కావున గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు.భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.పోలీసుశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాప వినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు.ఫాల్గుణ మాసం లో ఉత్తరఫల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు తుంబురు తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన తీర్థస్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామివారిని భక్తులు దర్శించుకుంటారు. ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే తుంబురు తీర్థ ముక్కోటిని దర్శించి, స్నానమా చరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ ముక్కోటిలో టిటిడి అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

ప్రజా సంక్షేమం... రాష్ట్రాభివృద్దే టీడీపీ ప్రధాన అజెండా

టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం రాష్ట్రాభివృద్దే ప్రధాన అజెండాగా తెలుగుదేశం – జనసేన బీజేపీ కూటమి పాలన సాగిస్తుందని జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి అన్నారుపుత్తూరు మున్సిపాలిటీ మొదటి వార్డు మిట్టపల్లూరు గ్రామం లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ జగన్ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం మోపిందని మండిపడ్డారు.పెరిగిన ఖర్చులతో బతకడం కష్టంగా మారిందన్నారు. నగిరి లో మంత్రి రోజా రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పి నన్ను గెలిపిస్తే నగరిని అభివృద్ధి చేస్తామని వాగ్దానం చేసి గెలిచిన తర్వాత నగరి అభివృద్ధిని గాలికి వదిలి మీడియాలో ప్రచారానికి పరిమితమైన రోజారెడ్డి ని 2024 ఎన్నికల్లో రోజా రెడ్డిని తప్పకుండా నగరి ఓడిస్తారని తెలియజేశారు 2024 ఎన్నికల్లో నగరి లో టీడీపీ -బీజేపీ -జనసేన కూటమి బలపరిచిన అభ్యర్థి గాలి భాను ప్రకాష్ గారు మెజార్టీతో గెలుపొందుతారని తెలియజేసారు టిడిపి జనసేన భాజపా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలపై ఎటువంటి భారం లేకుండా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని, జగన్ 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచేశాడని... బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీని ప్రజలు శాశ్వతంగా నమ్మబోరని, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం కావడం ఖాయమన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు 50 సంవత్సరాలకే 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామని,18 సంవత్సరాలు నిండిన 59 సంవత్సరాలలోపు వయసు గల మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని అదేవిధంగా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఇచ్చి బీసీలకు భద్రత కల్పిస్తామని, రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమ పాలనకు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే అంశంలో చిత్తశుద్ధితో కృషి చేస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని 3000 రూపాయలను ఇస్తామని తెలియజేశారు.నగరి లో పబ్లిసిటీ స్టార్ మాటలు నమ్మవద్దని, ఆరోపించారు. మనదగ్గర నుంచి అక్రమంగా తీసుకున్న సొమ్మునే వచ్చే ఎన్నికల్లో పంచాలని చూస్తున్నాడని ఆ ప్రజా ప్రతినిధికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం. మనం బాగుండాలంటే టీడీపీ బీజేపీ జనసేన కూటమి అధికారంలోకి రావాలని, అందుకు నగరి లో గాలి భాను ప్రకాష్ గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీల అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, వార్డు టిడిపి అధ్యక్షులు చొక్కలింగారెడ్డి, నాయకుల అర్ముగరెడ్డి, మురుగేశ్ రెడ్డి, బాలాజీ, గోపాల్, గణేష్ మణి రెడ్డి, రాజా, ఇరసా రెడ్డి, సుబ్రహ్మణ్య రెడ్డి, సుబ్బారామి రెడ్డి, గోవింద్ స్వామి రెడ్డి,వెంకటముని, ముని రెడ్డి,మునిరత్నం, నాగరాజు, కృష్ణవేణి,కుప్పారెడ్డి, చంద్రశేఖర్ ఢిల్లీ బాబు సురేష్,రమేష్ దేశమ్మ,మురుగమ్మ భాస్కర్,దేవయాని,దశరథన్ మీనాక్షి,వెళ్లిఅమ్మ, దేవయాని, చిట్టెమ్మ,రేఖ,విజయ,ప్రియా,అరుణ,లక్ష్మీపతి పవలకొడి, కుమార్, ఇంద్రాణి, మీనా వరలక్ష్మి,గోపాల్ రెడ్డి,దీప, నదియ, రోజా,గణపతి, శారద వెంకటేష్.కళ్లిపట్టమ్మ,జయమ్మ,,దేశమ్మ,ఆయమ్మ, మునెమ్మ, రుక్కమ్మ,చంద్రశేఖర్, టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కలవకొండ సమీపంలో రోడ్డు ప్రమాదం..వ్యక్తికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర–చిల్లకూరు: కలవకొండ గ్రామం సమీపంలో , గూడూరు దివిపాళెం కు చెందిన ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా , ఆరు వరుసల రహదారి పనులుముమ్మురంగా నిర్వహిస్తున్న సంస్థ కోసం వినియోగించే వాహనం ఢీకొట్టడంతో ఈ దుర్ఘటనజరిగింది అని స్థానికులు తెలిపారు. ఎస్ ఐ అంజిరెడ్డి విచారణ చేస్తున్నారు. నిజానిజాలు వెలికి చూస్తాయి. బాధితుడుని ప్రైవేటు వాహనంలో చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికితరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

నన్ను ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా

విశాలాంధ్ర - గుడిపాల :మండలంలో గురువారంఎలక్షన్ క్యాంపైన్ కార్యక్రమము లో ఎమ్మెల్యే అబ్యర్థి విజయానందరెడ్డి రామభద్రాపురం పంచాయితీలో గ్రామాలు చుక్కవారిపల్లె తో మొదలు పెట్టి అక్కడి ప్రజలను పరామర్శించి మేనిఫెస్టో కరపత్రాలను పంచి అక్కడ ప్రజలను వారి సమస్యలను కనుకొన్నారు, చుక్కవారిపల్లె గ్రామస్థులు తమ గ్రామ స్మశాన వాటిక కు దరి మధ్యలో కాలువ ఉండటం తో వర్షా కల సమయం లో స్మశాన వాటిక చేరుకోవడానికి ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుందని తమ సమస్యను విజయానందరెడ్డి విన్నవిచ్చుకొన్నారు విజయానందరెడ్డి, నాకు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి నన్ను గెల్పించండి నేను కల్వర్టర్ కట్టి మీసమస్యను తీరుస్తా అని హామీ ఇచ్చారు. మన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందుతున్నాయి కదా అవి మరల సక్రముగా అందాలంటే మం ఓటు ఫ్యాన్ గుర్తుకే వేసి గెలిపించవలసిందిగా కోరారు. తరువాత ముత్తుకూరు పల్లి, రామభద్రపురం, దాయం వారి పల్లి గ్రామాలకు క్యాంపైన్ చేసి కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమం లో మండల జె సి యస్ కన్వీనర్ సాయి , ప్రసాద్ రెడ్డి, హరిప్రసాద్ చౌదరి, సుధా నాయుడు, సూరి, తేజు, వేణు కిరణ్, త్యాగ, రఫీ, రోహిత్, రూబెన్, విజయ కుమార్, శివ, జయచంద్ర, గిరి, నాగరాజ్, సిలంబరసన్, రజినీకాంత్, జనార్దన్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

విద్యార్థి నేతలపై కేసు కొట్టివేత

విశాలాంధ్ర - తిరుపతి: 2017 సంవత్సరం తెలుగుదేశం ప్రభుత్వంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా వ్యవహరించిన ప్రొఫెసర్ దేవరాజుల నాయుడు గారు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. వారి అవినీతి అక్రమాల పైన ఎస్వీ యూనివర్సిటీలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం, ఎ.ఐ.ఎస్.ఎఫ్ ఏఐవైఎఫ్ యస్.యస్.యు.ఐ. సంఘాల ఆధ్వర్యంలో నిరవధికంగా నెల రోజులపాటు తీవ్రంగా బందులు, బాయికాట్లు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో వైసిపి విద్యార్థి నాయకులు వి. హరి ప్రసాద్ రెడ్డి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి బండి చలపతి వైసిపి విద్యార్థి విభాగం నాయకులు పోతు మురళీధర్, పి. హేమంత్ కుమార్ రెడ్డి, డిజె సుధీర్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు శివారెడ్డి, చలపతి, శశి, ఏఐవైఎఫ్ కత్తి రవి మరియు ఎన్.ఎస్.యు.ఐ. అమృతేజ, వసీం అక్రం గార్లతో పాటు మొత్తం 21 మంది పైన అక్రమంగా ప్రభుత్వాన్ని అడ్డం పెట్టకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఏడు సంవత్సరాలుగా ఈ కేసును విచారించినటువంటి తిరుపతి 4% ఏ.డి.జె. న్యాయస్థానం ఈ దినం కేసును కొట్టివేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు గత ప్రభుత్వా అవినీతి అక్రమాలపైన సాధించిన ఘన విజయంగా హర్షించారు.

వెంకన్నను దర్శించుకున్న నారా లోకేష్ కుటుంబ సభ్యులు

- దేవాన్ష్ పుట్టినరోజు కానుకగా టీటీడీ అన్నదానానికి రూ.38 లక్షల వితరణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన కుటుంబ సభ్యులతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక దర్శన విరామ సమయంలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా తన తల్లి భువనేశ్వరి, సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ తో కలిసి ఆలయంలోకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో నారా కుటుంబ సభ్యులకు అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు పురస్కరించుకుని తిరుమలేశుని ఆశీస్సులు పొందిన నారా లోకేష్ గత ఏడాది ప్రకారమే టీటీడీ మొత్తానికి ఒక్కరోజు అన్నదానానికి అయ్యే రూ.38 లక్షలను విరాళంగా అందించారు. నారా కుటుంబ సభ్యుల వెంట తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఆరణి శ్రీనివాసులు, ఊక విజయ్ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

రానున్న ఎన్నికలలో ఎక్కడ రీ-పోలింగ్ జరగకుండా

పోలీసులు కష్టపడి పనిచేయాలి

పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

హైవే రహదారిపై నిరంతర తనిఖీలు చేయాలి: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి: సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో గురువారం నాడు రేణిగుంట, గాజులమండ్యం పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ (శ్రీ.. కృష్ణ కాంత్ పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ., సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు.రానున్న ఎన్నికలలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అలసత్వం ప్రదర్శించరాదని దిశా నిర్దేశం చేస్తూ తీవ్రంగా హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారుల యొక్క ఫిర్యాదులను స్వీకరించి చిన్న సమస్యగా ఉన్నప్పుడే ఇరుపక్షాలను పిలిపించి, వారితో మాట్లాడి, సదరు సమస్యను పరిష్కరించి ఎటువంటి నేరం జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

రేణిగుంట పోలీస్ స్టేషన్ తనిఖీ: రేణిగుంట పట్టణం తిరుపతి నగరానికి తూర్పు వైపున ఒక మహా ద్వారం లాగా బాసిల్లుతున్నది. కాబట్టి కట్ట పుట్టాలమ్మ గుడి కూడలి, రమణ విలాస్ కూడళ్ళ పై నిరంతర నిఘా ఉంచి, ట్రాఫిక్ జామ్ కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆకస్మికంగా వాహనాల తనిఖీలను నిర్వహించి, ఎర్ర చందనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాన్ని అరికడుతూ, అలాగే హైవే పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రహదారి యందు తిరుగుతూ నేరాలు జరగకుండా నివారించాలన్నారు.

గాజులమండ్యం పోలీసు స్టేషన్ తనిఖీ: గాజులమండ్యం కూడలి వద్ద ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటూ, పారిశ్రామిక వాడలో నిరంతరం శాంతి భద్రతలను కాపాడుతూ కార్మికులు, ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలన్నారు. రేణిగుంట, గాజులమండ్యం పోలీస్ స్టేషన్ల పరిధి నందు నివాసం ఉంటున్న కేడీలు, బీసీలు, డిసీలు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో నేర నివారణ చేయుటకు బీట్ సిస్టంను మరింత మెరుగు పరచాలన్నారు.పోలీస్ స్టేషన్ల సిబ్బందితో సమావేశమై వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ఎక్కడ కూడా అలసత్వం ప్రదర్శించకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా విధుల యందు మానవతా దృక్పథంతో నిక్కచ్చిగా ఉండి, స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి మేమున్నామని ధైర్యాన్ని ఇచ్చి ఫిర్యాదుదారులకు భరోసా ను కల్పించాలన్నారుఈ కార్యక్రమంలో ఎస్పీ డిఎస్పీ భాస్కర్ రెడ్డి, రేణిగుంట డిఎస్పీ భవ్య కిషోర్, సిఐలు మల్లికార్జున రేణిగుంట, సుబ్బరాయుడు గాజులమండ్యం, ఎస్ఐలు, రేణిగుంట, గాజులమండ్యం పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి, బిజెపిలను ఓడించండి

- సిపిఐ నేతలు నాగరాజు, జనార్దన్‌లు పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రంలో, కేంద్రంలో గత ఐదేళ్లుగా ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ ప్రజల్ని అన్ని విధాలుగా దగా చేసి, కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, అవినీతి, అరాచక పాలన సాగించిన వైసిపి, బిజెపి పార్టీలకు తగు బుద్ధి చెప్పి ఎన్నికల్లో సాగనంపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజన్, సహాయ కార్యదర్శి టి.జనార్దన్ పిలుపిచ్చారు. గురువారం చిత్తూరు ఎఐటియు కార్యాలయంలో జిల్లా సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం వి.సి.గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశంలో వారు ప్రసంగిస్తూ గత ఎన్నికల్లో ఎన్నోహామీలు గుప్పించి ప్రజల్ని మోసగించి అధికారం కైవసం చేసుకున్న బిజెపి , వైసీపీ లు ఐదేళ్ల పాటు చుక్కలు చూపించారని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు,,ప్రతి వ్యక్తి కి 15లక్షలు అకౌంట్ లో వేయడం, రైతు ఆదాయం రెట్టింపు,, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం వంటివి ఉత్తుత్తి హామీలు గా మారాయని దుయ్యబట్టారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడం, జీఎస్టీ తో నిత్యా వసర ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపారని విమర్శించారు.. ప్రధాని మోడీ ప్రజావ్యతిరేకతను పక్కదారి మళ్ళించేందుకే పూర్తి గాని రామాలయం ప్రారంభం,, వివాదాస్పద సిఎఎ, జ్ఞానవాపి , ప్రస్తుతం మహిళల్ని మోసగించేందుకు శక్తి,, వంటి అంశాలు తీసుకొస్తున్నారని తెలిపారు.. అయితే విజ్ఞులైన ఓటరు లు ఇలాంటి చవకబారు చర్యలను తిప్పి కొట్టడం ఖాయం అన్నారు.రాష్ట్రంలోని వైసిపి కేవలం సంక్షేమం పేరుతో బటన్ నొక్కడం, అందులోనూ 50, శాతం ప్రజలను పలు నిబంధనలు పేరుతో పక్కన పెట్టారని పేర్కొన్నారు.ఎన్నికల హామీ లలో, భాగంగా ప్రతిసంవత్సరం జాబ్ కేలండర్,మెగా డిఎస్సీ,, మద్యనిషేధం, తో పాటు. 126 హామీ లు అలాగే,జిల్లాలో విజయ డెయిరీ, సహకార చక్కెర కర్మాగారాలు పునః ప్రారంభం వంటి ప్రధాన హామీ లు గాలికి వదిలేశారని ఆరోపించారు . ఇలాంటి ప్రజా కంటక ప్రభుత్వాలను రాబోవు ఎన్నికల్లో సాగనంపాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో భాగంగా, సిపిఐ తరపున చిత్తూరు, పుంగనూరు నియోజకవర్గాల్లో శాసనసభ కు అభ్యర్థులను నిలబెట్టడానికి రాష్ట్ర కమిటీ ని కోరినట్లు వారు తెలిపారు. జిల్లాలో కార్మిక, రైతాంగ ,పేద ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్న సిపిఐ,ని ఆదరించి గెలిపించాలని కోరారు. అలాగే వైసీపీ, బిజెపి,వారి అంటకాగే పార్టీలను ఓడించాలని పిలుపిచ్చారు.ఈ సమావేశంలో, సిపిఐ నాయకులు గోపీనాథ్ ,సత్య మూర్తి, జయలక్ష్మి,కుమారి,రమాదేవి, గజేంద్ర,లతారెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుపతి: బెంగుళూరుకు చెందిన అగర్వాల్ ఇండెక్స్ పర్సన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. 20 లక్షలు విరాళం అందించింది. ఈ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

మే 2 నుంచి ఏపీ ఆర్ సెట్ 2023-24 ప్రవేశ పరీక్షలు

కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు

విశాలాంధ్ర - తిరుపతి: ఏపీ ఆర్ సెట్ 2023-24 ప్రవేశ పరీక్షలు మే 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పీహెచ్. డీ సీట్ల భర్తీకి ఏపీ ఆర్ సెట్ 2023- 24 నోటిఫికేషన్ వెలబడిన విషయం తెలిసిందే. మార్చి 19 వ తేదీతో దరఖాస్తు గడువు ముగిసింది. అయితే, ఈ నెల 29 వరకూ రూ. 2 వేలు అపరాధ రుసుంతోనూ, ఏప్రిల్ 6 వ తేదీ వరకూ రూ. 5 వేలు అపరాధ రుసుంతో దరఖాస్తు గడవు ఉంది. ఏప్రిల్ 10 వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు ఏపీ ఆర్ సెట్ 2023 -24 కన్వీనర్ ప్రొఫెసర్ బి దేవ ప్రసాద రాజు తెలిపారు.

ముక్కంటి సేవలో తెలంగాణ ఐఏఎస్ అధికారిణి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని గురువారం తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ అధికారిణి అనిత రామచంద్రన్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించు కున్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికారు. అనిత రామచంద్రన్ మొదట కుటుంబ సభ్యులతో కలసి రాహు-కేతు సర్ప దోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

యధేచ్ఛగా....

ఎలక్షన్ కోడ్‌కు తూట్లు

ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ సిమెంటు రోడ్ల నిర్మాణం

ఎన్నికల ప్రవర్తనా నియమావళి గాలికి వదిలేసిన వైనం

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం శాసనసభ, పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ను గతవారం ప్రకటించడంతో తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. చంద్రగిరి మండలం, పనపాకం పంచాయితీ, పాకాలవారిపల్లిలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగానే కొందరు వైసీపీ నేతలు ప్రభుత్వ అభివృద్ధి పనులు ప్రారంభించారని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. యధేచ్ఛగా ఎలక్షన్ కోడ్ కు తూట్లు పొడుస్తున్నారని మండల, పంచాయితీ అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా బడా నేతలు, బినామీ కాంట్రాక్టర్లు కలిసి పనులు కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతర్ చేస్తూ పాకాలవారిపల్లెలో సిమెంట్ రోడ్లు పనులు శరవేగంగా చేపడుతున్నారని. స్థానికులు ప్రతిపక్షాలు సమాచారం అందించినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం శోచనీయం మంటున్నారు. ఇక్కడ అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి గాలికి వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎలక్షన్ కోడ్ అధికార పార్టీ నేతలకు వర్తించదా..? అంటూ పలువురు ప్రశ్నిస్తూ విమర్శిస్తున్నారు. కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రతిపక్షాల నేతలు డిమాండ్ చేశారు.ఎంపీడీవో వివిధ సూర్య సాయి ని వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.